69 చీని చెట్లు నరికివేత

యాడికి, నవంబర్ 19 (అనంత ప్రభ)
యాడికి మండలం ఓబులాపురం గ్రామ పొలాల్లో 69 చీని చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారని వచ్చిన ఫిర్యాదు పై యాడికి సిఐ ఈరన్న కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు ప్యాపిలి మండలం గుట్లపల్లి గ్రామానికి చెందిన రంగస్వామి ఓబులాపురం గ్రామంలోని తన తొమ్మిది ఎకరాల్లో చీని చెట్లు సాగు చేశారు. మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 69 చీని చెట్ల నరికి వేతపై దర్యాప్తు చేస్తున్నామని, క్లూస్ టీం కూడా సంఘటన స్థలాన్ని పరిశీలించిందని తెలిపారు

యాడికిలో ఘనంగా నవజ్యోతుల మహోత్సవం

యాడికి, నవంబర్ 19 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని సంత మార్కెట్‌లోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం నందు శ్రీ చౌడేశ్వరి దేవి నవజ్యోతుల మహోత్సవం బుధవారం తొగటవీర క్షత్రియులు మరియు భక్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం తెల్లవారుజామున దేవరింటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడే సిద్ధం చేసిన నవజ్యోతులను తొగటవీర క్షత్రియులు సంప్రదాయరీతిలో తలపై ఎత్తుకుని శోభాయాత్రను ప్రారంభించారు. పురవీధుల గుండా సాగిన ఈ ఊరేగింపులో భక్తిగేయాలు, ఖడ్గపద్యాలు, నృత్యాలతో ప్రాంతమంతటా పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం సంత మార్కెట్‌లోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆనవాయితీగా వస్తున్న చాగంటి చౌడమ్మ అమ్మవారిని పల్లకిలో పురవీధుల గుండా ఊరేగించడం విశేషంగా నిలిచింది. అమ్మవారి దర్శనం కోసం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహోత్సవం సందడి, ఆధ్యాత్మిక భక్తితో యాడికి కళకళలాడింది.

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రాంతాల్లూరిని మర్యాదపూర్వకంగా కలిసిన సునీల్ కుమార్

యాడికి, నవంబర్ 19 (అనంత ప్రభ)
జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం పిలుపు మేరకు యాడికి జనసేన మండల కన్వీనర్ సునీల్ కుమార్ బుధవారం మంగళగిరి వెళ్లి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంతాల్లూరి మరియు ఇతర పార్టీ పెద్దలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాడిపత్రి నియోజకవర్గంలోని స్థితిగతులు, సమస్యలపై వివరణాత్మక చర్చ జరిగింది. సభలో పార్టీ సంస్థాగత నిర్మాణం, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏర్పడిన పరిస్థితులు, త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళ్లాలో అంశాలు సూచించబడ్డాయి. అదనంగా కూటమి ప్రభుత్వంలో ఎదురవుతున్న సమస్యలపై పార్టీ ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారం చూపేలా భరోసా ఇచ్చింది. సునీల్ కుమార్ యాడికి మండలంలోని దీర్ఘకాలిక సమస్యలపై అర్జీ దాఖలు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు

మన డబ్బులు మన లెక్కల పైన అవగాహన

యాడికి, నవంబర్ 19 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలో శ్రీ మంజునాథ గ్రామైక్య సంఘం, చెన్నకేశవ గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో అనిమేటర్లు, గ్రామ సంఘ నాయకులు, సంఘ సభ్యురాల్లతో కలిసి వెలుగు కార్యాలయ అధికారులు అవగాహన, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాడికి మండల ఎంపీడీవో వీరరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పది గ్రామ సంఘాలకు ఈనారీ ద్వారా సంఘం ఏర్పాటు అయ్యినప్పటి నుండి జరిగిన ఆర్థిక లావాదేవీలు, సభ్యుల వ్యక్తిగత జీవనోపాధి వివరాలు వంటి అన్ని సమాచారాన్ని సభ్యుల స్మార్ట్‌ఫోన్‌లలోని యాప్ ద్వారా వీక్షించే సౌకర్యం కల్పించబడిందని అధికారులు వెల్లడించారు. చదువు రాని సభ్యులు కూడా వాయిస్ ఆధారిత సౌకర్యం ద్వారా తమ ఆర్థిక లావాదేవీలను తెలుసుకోవచ్చని చెప్పారు. అదే విధంగా ఏదైనా సమాచారం తప్పుగా ఉన్న పక్షంలో సభ్యులు తమ ఫోన్ నుంచే గ్రీవెన్స్ కంప్లైంట్ నమోదు చేసుకునే సదుపాయం ప్రభుత్వం ఎస్ఈఆర్పీ సంస్థ ద్వారా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏపీఎం చంద్రశేఖర్, సీసీలు మల్లికార్జున, సుధాకర్, పుల్లయ్య, లక్ష్మయ్య, పద్మావతి, అనిమేటర్లు లక్ష్మీ, అరుణ, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యాడికి టీడీపీ మండల కన్వీనర్‌గా దడియాల ఆదినారాయణ ఎంపిక

యాడికి, నవంబర్ 19 (అనంత ప్రభ)
యాడికి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్‌గా దడియాల ఆదినారాయణ ఎంపికపై స్థానిక నేతలు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి చంద్ర, వసంతం నారాయణస్వామి, చిట్టెపు చంద్రశేఖర్ రెడ్డి, సింహం ఆంజనేయులు, నంద్యాల రామాంజనేయులు, తాండ్ర విక్రమ్, మహమ్మద్ రఫీ, హాజీ పీరా, మిట్ట ఖాదర్ వలీ నంద్యాల రామాంజనేయులు, పూల తోట శ్రీనివాసులు, వసంతం ఉదయ్ కుమార్, రాఘవేంద్ర, గంగాధర, దాదా భాష, గిరి తదితర నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు

కేజీబీవీ లో మిషన్ శక్తి సంబల్ పై అవగాహన కార్యక్రమం

యాడికి, నవంబర్ 19 (అనంత ప్రభ)
యాడికి మండలం వేములపాడు గ్రామ సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో బుధవారం తాడిపత్రి సిడిపిఓ సాజిదా బేగం మరియు కేజీబీవీ ఎస్ ఓ నిర్మల ఆధ్వర్యంలో యాడికి ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయకుమారి మిషన్ శక్తి సంబల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాజిదా బేగం మాట్లాడుతూ మిషన్ శక్తి సంబల్ అనేది మహిళల భద్రత మరియు సాధికారత కోసం భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక పథకమని, ఈ పథకం ద్వారా బాల్యవివాహాల నిర్మూలన, బాలల హక్కులు, పాఠశాల విద్యార్థుల డ్రాప్ అవుట్, మహిళల భద్రత కొరకు హెల్ప్ లైన్ నెంబర్లు మొదలైన వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు, బేటి బచావో బేటి పడావో అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక పథకం అని, దీని ప్రధాన లక్ష్యం బాలికల సంక్షేమం మరియు సాధికారతను ప్రోత్సహించడం అని తెలిపారు. ఏ సమస్యలు వచ్చినా సంబంధిత అధికారులకు ధైర్యంగా తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాయల చెరువు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శంషాద్ బేగం, సచివాలయం మహిళా పోలీస్ సురేఖ, అంగన్వాడి మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

అన్నదాత సుఖీభవ 2 వ విడత ప్రారంభోత్సవ కార్యక్రమం



కూడేరు, నవంబర్ 19 (అనంత ప్రభ)
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎం కిసాన్ మరియు "అన్నదాత సుఖీభవ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రం వద్ద సర్పంచ్ మేనుగా లలితమ్మ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ మురళి అగ్రికల్చర్ అధికారులు బుధవారం రోజున ప్రారంభోత్సవం చేశారు. పీఎం కిసాన్" పథకాల ద్వారా రైతు కుటుంబాల సంక్షేమార్థం ఆర్థిక సహాయాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమం 19-11-2025 న నిర్వహించబడింది. ప్రధానమంత్రి మరియు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో పీఎం కిసాన్ 21వ విడత మరియు అన్నదాత సుఖీభవ 2 వ విడత నిధులు రైతుల బ్యాంక్ ఖాతాలకు పంపిణీ చేయడం జరిగింది.
కూడేరు మండలానికి సంబంధించిన లబ్ధిదారుల వివరాలు పీఎం కిసాన్ 8,537 రైతు కుటుంబాలకు ₹1.71 కోట్లు,అన్నదాత సుఖీభవ - 9,454 రైతు కుటుంబాలకు ₹4.73 కోట్లు మొత్తంగా కూడేరు మండలంలోని 9,454 రైతు కుటుంబాలకు ₹6.44 కోట్లరూపాయలు జమ చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మురళి, సర్పంచ్ లలితమ్మ, స్థానిక నాయకులు జయప్ప,వెంకటేశులు,బొమ్మయ్య,తలారినారాయణస్వామి , అలాగే రైతు సేవ కేంద్రం ఇన్‌ఛార్జీలు పాల్గొన్నారు. రైతులకు పథకాలపై అవగాహన కల్పిస్తూ, మరిన్ని కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలియజేశారు

బాల్య వివాహం అరికట్టడమే మన బాధ్యత

బుక్కరాయసముద్రం, నవంబర్ 19(అనంత ప్రభ)
అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున రెడ్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో ఐ సి ఎస్ అధికారులు మరియు మండల అధికారులతో బాల్య వివాహాల నియంత్రణపై (అరికట్టడంపై) ప్రత్యక్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల అనేక అనర్థాలకు దారితీస్తుందని ఆడపిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాలు దాటిన తర్వాత తే పెళ్లిళ్లు చేసుకోవాలని చిన్న వయ-సులోని పెళ్లిళ్లు చేసుకుంటే చదువుపై దృష్టి సాధించలేకపోవడమే కాకుండా భవిష్యత్తు పాడవుతుందని తద్వారా భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాలను సాధించలేమని చిన్న వయసులోనే పెళ్లిళు చేసుకోవడం వల్ల ఆర్థిక మానసిక ఆరోగ్య పరిస్థితులు దెబ్బతింటాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్ రామ్మోహన్ , ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరి, హెచ్ఎం వసుంధర, రెడ్స్ ఎన్జిఓ అనిత వారి సిబ్బంది పాల్గొన్నారు.

17 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపు ప్రోగ్రామ్

అనంతపురం, నవంబర్ 19 (అనంత ప్రభ)
ఈ నెల 17 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వైద్య మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది చేత జరుగుతున్న లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపు ప్రోగ్రామ్ ను జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డా జయలక్ష్మి కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కడదర కుంట గ్రామంలో జరుగుతున్న కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే విధానాన్ని పరిశీలించడం జరిగింది.
ఈ సందర్భంగా సర్వే నిర్వహించే వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు ముఖ్యంగా గ్రామాల్లో సర్వే సందర్భంలో ప్రజలు కు అవగాహన కల్పించాలని ఆదేశించారు కుష్టు వ్యాధి అతి సాధారణ వ్యాధి అని , 6 నెలలు లేదా ఒక సంవత్సరము పాటు మల్టీ డ్రగ్ థెరఫీ మందులు వాడితే ఏ దశ లో అయినా పూర్తి గా నయం అవుతుంది అని తెలపాలని కోరారు అలాగే ఈ సర్వే లో ఇంట్లో ఉండే ప్రతి ఒక్కరిని అప్రమత్తంగ స్క్రీనింగ్ చేయాలని స్పర్శ లేని మచ్చలు ఉన్న లేదా అనుమానపు లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు డాక్టర్ పరీక్షకు పంపాలని అక్కడ కుష్టు కేసు గా నిర్ధారణ అయిన తరువాత ఎండిటి చికిత్స అందించాలని అలాగే వారికి పలు సూచనలు చేయాలని ఆ కుటుంబం లో ని వ్యక్తులకు సింగిల్ డోస్ రిఫార్మిన్ చికిత్స అందించాలని తెలిపారు ఇందులో పి యం ఓ నాగన్న సి ఎచ్ ఓ సరోజమ్మ, సూపర్వైజర్ యశోద ,ఎం ఎల్ ఎచ్ పి లు , ఏ యన్ యం లు ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రెండవ విడత నిధులు విడుదల

ఉరవకొండ, నవంబర్ 19 (అనంత ప్రభ)
కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలం నుంచి అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద 2025- 26వ సంవత్సరానికి సంబంధించి రెండవ విడత నిధులు విడుదల చేసే కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఉరవకొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద 2025- 26వ సంవత్సరానికి సంబంధించి రెండవ విడత నిధులు విడుదల చేసే జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, వ్యవసాయ జెడి ఉమామహేశ్వరమ్మ, ప్రకృతి వ్యవసాయం డిపిఎం లక్ష్మనాయక్, ఎడి సత్యనారాయణ, ఏవో రామకృష్ణ, స్థానిక టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం కిసాన్ 21వ విడత - అన్నదాత సుఖీభవ రెండవ విడత కార్యక్రమము కింద ఒక్కొక్క రైతుకు 7,000 రూ-పాయలు అకౌంట్ కు జమ చేయడం జరిగిందన్నారు. ఇందులో అన్నదాత సుఖీభవ కింద 5,000 రూపాయలు, పీఎం కిసాన్ కింద రెండు వేల రూపా-యలు ప్రతి రైతు అకౌంట్ కు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 2,75,642 మంది రైతులకు రూ.188.98 కోట్లు రైతుల అకౌంట్లకు జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా ఉద్యాన పంటల సాగుకు అనుకూలంగా ఉంటుందని, ప్రతి ఏడాది 20 వేల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని, దీనితో ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో హంద్రీనీవా కాలువ వచ్చాక నీటి వనరులు పెరిగాయన్నారు. ప్రకృతి వ్యవసాయము మరియు ఉద్యాన పంటల పైన ఎక్కువగా దృష్టి పెట్టవలసిందిగా రైతులకు సూచించారు.
అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద 2025- 26వ సంవత్సరానికి సంబంధించి నిధులు విడుదల చేసే కార్యక్రమమును గౌరవ ప్రధానమంత్రివ-ర్యులు నరేంద్రమోదీ గారు కోయంబత్తూర్ లో, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలో ప్రారంభించగా, ఈ కార్యక్రమాన్ని యొక్క లైవ్ టెలికాస్ట్ ద్వారా వీక్షించడం జరిగింది. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద ఉరవకొండ నియోజకవర్గంకు సంబంధించి 47,680 మంది రైతులకు రూ.32.83 కోట్లు రైతుల అకౌంట్లో జమ చేయడం జరగగా, ఉరవకొండ మండలంలో 8,818 మంది రైతులకు 6 కోట్ల రూ-పాయిలు రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగింది. ఇందుకు సంబంధించి రైతులకు మెగా చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసా-య అధికారి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ కింద ఏమైనా సమస్యలు ఉంటే రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వారి సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక దేవినేని పురుషోత్తం, సుంకరత్నమ్మ, బోధపాటి గోవిందప్ప, రేగటి నాగరాజు, మోపిడి గోవిందు, సినిమా రామాంజనేయులు, పీ కేశవ్, సర్పంచ్ సీతారాముడు, స్థానిక నాయకులు రైతులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు భూమి కేటాయింపు

ఆత్మకూరు, నవంబర్ 19 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం లో గతంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు కేటాయించిన భూమిని ఇతరులు ఆక్రమించుకోవడం తో మాజీ మంత్రివర్యులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సహకారంతో ఆత్మకూరు ఇంచార్జ్ బాలాజీ చౌరవతో బుధవారం రోజున ఎస్సీ కమ్యూనిటీ భవాని నిర్మాణం కు కి సంబంధించిన భూమిని తిరిగి ఎస్సీ ల కె కేటాయించాలని అధికారులను ఆదేశించడంతో తాసిల్దార్ లక్ష్మీ నాయక్ మండల కన్వీనర్ శ్రీనివాసులు హిందూపురం పార్లమెంట్ అధికారి ప్రతినిధి శశాంక్ బాబు మండల ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా పట్టాను అందజేశారు. దీనికి సహకారం అందించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మోక్షిత విష్ణు ప్రియారెడ్డి వివాహ శుభకార్యానికి కూడేరు మండల వైసీపీకి ఆహ్వానం

- నేడు కూడేరు శివరావు ఫంక్షన్ హాల్ కు విచ్చేయనున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి
- వివాహ శుభకార్యానికి మండల వైసీపీని ఆహ్వానించనున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

కూడేరు, నవంబర్ 19 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జి వై విశ్వేశ్వరరెడ్డి సూచనలు మేరకు మన రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి...అన్న తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి కూతురు వివాహ మహోత్సవం 23-11-2025 తేదిన జరుగు శుభకార్యానికి మన ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి విచ్చేయుచున్నారు.
అందుకు గాను రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి 20-11-2025 ఉదయం 10:30 గంటలకు కూడేరు శివరావు ఫంక్షన్ హాల్ కడదరకుంట రోడ్డు దగ్గరికి విచ్చేయుచున్నారు. కావున సర్పంచ్ లు ఎంపీటీసీ లు అనుబంధ. విభాగం అధ్యక్షులు వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు అందరు రావలసినదిగా కోరుచున్నాము.

అన్న దాతా సుఖీభవ చెక్కుల పంపిణి

అనంతపురం, నవంబర్ 19 (అనంత ప్రభ)
అనంతపురం ఈ రోజు అనంతపురం అర్బన్ పరిధి లోని నారాయణపురం పంచాయతీ రైతు భరోసా కేంద్రం వద్ద జరిగిన 'అన్నదాత సుఖీభవ' 2వ విడుత చెక్కుల పంపిణీ కార్యక్రమం లో అర్బన్ ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి ప్రసాద్ అధ్యక్షతన 371 మంది రైతులకు 24.73 లక్షల మెగా చెక్కును అందజేసి అనంతరం లబ్ధిదారులకు సబ్సిడీ ట్రాక్టర్, డ్రిప్పు పరికరాలను అందించిన కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నేతలతో కలిసి పాల్గొన్న టీడీపీ నాయకులు కమ్మూరు నాగరాజు.

యువత ముందుకు రండి రక్తదానం చేస్తే ప్రాణాలు నిలుస్తాయి

యాడికి, నవంబర్ 19 (అనంత ప్రభ)
యువత, ఆరోగ్యవంతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి పిలుపునిచ్చారు. యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం ఎదురుగా బుధవారం నిర్వహించిన ఓ రక్తదాన శిబిరంలో ఆయన రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ రక్తదానం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి దుష్ప్రభవాలు లేవని, ఒకే రక్తదాత నాలుగు ప్రాణాలను కాపాడగలడని వైద్య నిపుణులు తెలియజేస్తున్నారన్నారు. ఒక సారి రక్తదానం చేయడానికి ఐదు నిమిషాల సమయం సరిపోతుందని కానీ ఆ రక్తం ఒకరి జీవితాన్ని పూర్తిగా మార్చగలదన్నారు. రక్తం అవసరమైన రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ, దాతల సంఖ్య మాత్రం తగినంతగా లేకపోవడంతో ఆస్పత్రులు తరచూ కొరతను ఎదుర్కొంటున్నాయని , అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు.